గురువారం, తెలంగాణ
18 సెప్టెంబర్ 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## నాగారం పురపాలక సంఘంలో ప్రత్యేక కార్యక్రమాలు

### స్వచ్ఛతా హీ సేవా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



**కీసర, సెప్టెంబర్ 17, (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపల్ కార్యాలయం, దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం, అలాగే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ను పురస్కరించుకొని, నాగారం పురపాలక సంఘంలో శుభ్రత, ప్రజాపాలనపై వివిధ ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలు పురపాలక సంఘం కమిషనర్ శ్రీ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ జెండా ఆవిష్కరణ చేసి, స్వచ్ఛత ప్రతిజ్ఞను పురపాలక సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, యువతతో కలిసి పఠించారు. అనంతరం నాగారం ప్రధాన రోడ్డు గుండా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులుతో వీధులలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పట్టణంలోని రోడ్లు, పార్కులు, ప్రభుత్వ భవనాల పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి చెత్త తొలగింపు, శుభ్రత చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ సంతోష్ కుమార్, మేనేజర్ సురేష్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ నాగేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ బి. శ్రవణ్ కుమార్ సహా మున్సిపాలిటీ సిబ్బంది, గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రత మన బాధ్యత మాత్రమే కాదు, మన సంస్కృతిలో కూడా ఒక ముఖ్య భాగం. ప్రతి పౌరుడు పరిశుభ్రతకు కట్టుబడి ఉంటేనే ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యమవుతుంది అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకలు



**జిన్నారం (నినాదం):** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ,దోమడుగు గ్రామంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుండి యజ్ఞాలు, హోమాలు , భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి హాజరై విశ్వకర్మ సమాజ అభివృద్ధికి చేయూతనిచ్చేందుకు ఎల్లప్పుడూ తాను సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... కార్మికుల పండుగ విశ్వకర్మ జయంతి ఉత్సాహంగా నిర్వహించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా వృత్తిదారులు ఐక్య ర్యాలీలు నిర్వహించారు. యంత్రాలు వాహనాలకు పూజలు విశ్వకర్మ జయంతి ప్రత్యేకత, సాంస్కృతిక కార్యక్రమాలు శిల్పకళ నృత్యాలు పాటలతో విశ్వకర్మ జయంతి వేడుకలు, సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బ్రహ్మం, రాజశేఖర్, వెంకటేష్ ,రవీంద్ర చారి, ఆంజనేయులు చారి ,లక్ష్మణ్ చారి, దామోదర చారి, సత్యనారాయణ చారి, బ్రహ్మచారి ,తదితరులు విశ్వకర్మ సంఘ సభ్యులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో విశ్వకర్మ జయంతోత్సవాలు



**పటాన్‌చెరు. సెప్టెంబర్. 17(నినాదం):** భారతీయ శిల్పకారుడు మరియు సృష్టికర్త విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద యువజన సేవ సమితి మరియు జేపీ కాలనీలోని శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, ఏర్పాట్లు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఎం డి ర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంలో ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ "విశ్వకర్మ జయంతి ప్రతి వ్యక్తికి ఆత్మవిశ్వాసాన్ని, కృషి ప్రేరణను అందించే ప్రత్యేక దినంగా నిలవాలి. ప్రతి వ్యక్తి తన సామర్థ్యాన్ని విస్తరించి, కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని అభివృద్ధిని సాధించాలి" అని ఉద్ఘాటించారు. విశ్వకర్మ జయంతి భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన పండుగగా గుర్తించబడింది. శిల్పకారులు, యంత్రకారులు, మెకానికల్ ఇంజనీర్లు మరియు వృత్తిపరులు ఈ దినాన్ని తమ ఉపకరణాలు పవిత్రీకరించి, మంచి పనితీరుకు సంకల్పం తీసుకునే రోజుగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో సామాజిక బాధ్యత పెంపొందించడం, సంప్రదాయ పూజా విధానాలను కొనసాగించడం మరియు సాంకేతికత అభివృద్ధిలో ప్రేరణ కల్పించడం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది. కార్యక్రమంలో గూడెం మధుసూదన్ రెడ్డి , రుద్రారం శంకర్ , చందు , యువజన సేవ సమితి అధ్యక్షులు విజయ్ , రాజు గౌడ్ , వీరేశ్ , సంతోష్ , శ్రీనివాస్ మరియు యువజన సేవ సమితి సభ్యులు, ఎం డి ర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా.. శక్తివంతమైన కుటుంబం.. ఇదే వికసిత ఆధారం



**పటాన్ చెరు. సెప్టెంబర్.17( నినాదం):** రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న మండల్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్థ నారీ శక్తివంత కుటుంబ అభియాన్ అనే నినాదంతో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని ఈరోజు స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ హాస్పిటల్ డాక్టర్ కల్పన మరియు వారి సిబ్బందితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈనెల 17-09-2025 నుంచి 02-10-2025 వరకు మహిళలకు ఉచితంగా వైద్య ఆరోగ్య సేవలు అందించడం,ఆరోగ్యకరమైన జీవనశైలి నిర్వహణ,ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చూడడం,అలాగే ఆరోగ్య మహిళా,శక్తివంతమైన కుటుంబం,ఇదే వికసిత ఆధారం అని తెలిపారు.మహిళల ఆరోగ్య సంరక్షణ,గర్భిణీ స్త్రీలు,బాలింతలు, యువతులలో రోగ నిర్ధారణ,పోషకాహార లోపం నివారణ,అనీమియా తగ్గింపు,శానిటేషన్, మెన్స్ట్రుయల్ హైజీన్ పై అవగాహన,ఆరోగ్య సేవలకు అందుబాటు పెంపు,మహిళ ఆరోగ్యమే కుటుంబ బలం ఆరోగ్యవంతమైన తల్లి,ఆరోగ్యవంతమైన పిల్లలు కుటుంబం,సమాజం శక్తివంతం కావడమే లక్ష్యం.

# సమాజ మార్పునకు నాంది...

**జిన్నారం (నినాదం):** బొల్లారం మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ప్రజా పాలన దినోత్సవాన్ని అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కిషన్ మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ కిషన్ మాట్లాడుతూ... ప్రజా పాలన దినోత్సవం బొల్లారం మున్సిపల్ పరిధిలో ఘనంగా జరుపుకున్నాం. ప్రజా పాలన ప్రజల పండుగ అంటూ, సమగ్ర అభివృద్ధికి ప్రజాపాలన స్ఫూర్తి అని ఆయన తెలిపారు. ప్రజల అభిప్రాయమే పాలనకు దిక్సూచి అని అన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని గుర్తుచేసే ప్రత్యేక దినం, ప్రభుత్వం ప్రజల మధ్య విశ్వాస బంధాన్ని బలోపేతం చేసే రోజు అని అన్నారు. అనంతరం కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి మున్సిపల్ వీధుల్లో స్వచ్ఛతాహి సేవ 2025 ర్యాలీ నిర్వహించి ప్రజలకు స్వచ్ఛత అంశాలపై అవగాహన కల్పించారు. మాజీ కౌన్సిలర్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అమరవీరుల





త్యాగాల మూలంగానే తెలంగాణకు విముక్తి లభించింది అన్నారు. సమగ్ర అభివృద్ధికి ప్రజాపాలన స్ఫూర్తి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు పునరంకితం, స్పందనతో సాగిన ప్రజా పాలన దినోత్సవ వేడుకలు,మంచి పాలన





సమర్ధవంతమైన సేవలందించడం లక్ష్యం, ఈ కార్యక్రమంలో ఆనంద్ కృష్ణారెడ్డి సంపత్ రెడ్డి శ్రీధర్ రెడ్డి గోపాలమ్మ చంద్రయ్య నరసింహారాజ్ రాజు చక్రపాణి భాస్కర్ బషీర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అఖండ భారత్ నిర్మాణమే లక్ష్యం

- నల్లబెల్లిలో ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

**నల్లబెల్లి, సెప్టెంబర్ 17(నినాదం):** అఖండ భారత్ నిర్మాణమే లక్ష్యంగా భరతమాత సేవలో నిరంతరం పరితపిస్తున్న కారణజన్ముడు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని బిజెపి మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ అన్నారు. బుధవారం నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను బీజేపీ శ్రేణులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ - 75 సంవత్సరాల భారత రాజకీయ చరిత్రను తిరగరాసి, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న అపర చాణక్యుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. 2014లో ప్రధాని బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోడీ, 2019 2024లో మళ్లీ ప్రజల విశ్వాసంతో ప్రధాని పదవిని అధిరోహించి, భారత్ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా పెంపొందించారని తెలిపారు. మోడీ రాజకీయ ప్రస్థానాన్ని గుర్తు చేస్తూ - గుజరాత్ ముఖ్యమంత్రిగా 2001 నుండి 2012 వరకు పనిచేసిన ఆయన, అనంతరం భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నారని వివరించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని బీజేపీ శ్రేణులు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్, గుర్రపు నరేష్, భూక్యా మైభూ, మండల కార్యదర్శి బూర కృష్ణ గౌడ్, కోశాధికారి మురికి మనోహర్, సీనియర్ నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు, పెరుమాండ్ల కోటి, ఊటుకూరి చిరంజీవి, వల్లే పర్వాతలు, యువ మోర్చా మండల నాయకులు, మహిళా మోర్చా నాయకులు మరియు అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి సంరక్షణ కోసం విన్ విజన్‌తో గీతం అవగాహన



**పటాన్‌చెరు. సెప్టెంబర్. 17(నినాదం):** గీతం కమ్యూనిటీకి నాణ్యమైన కంటి సంరక్షణ ప్రయోజనాలను అందించడానికి హైదరాబాదులోని విన్ విజన్ ఐ హాస్పిటల్ తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా, గీతం, హైదరాబాదు ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు, గ్లాకోమా, కంటి శుక్లం, రెటీనా స్క్రీనింగ్ లతో సహా వార్షిక సమగ్ర కంటి పరీక్షలు విన్ విజన్ వైద్యుల బృందం చేపట్టనుంది. శస్త్రచికిత్సలు, ఇతరత్రా చికిత్సలు, కళ్లద్దాలు, మందులను ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు వాస్తవ రుసుములో ప్రత్యేక తగ్గింపు ఇవ్వనున్నారు. అంతేగాక, కంటి ఆరోగ్య అవగాహనపై కూడా విన్ విజన్ వైద్యులు దృష్టి పెడతారు. అందులో భాగంగా, గీతం ప్రాంగణంలోనే స్క్రీనింగ్ క్యాంపులు, డిజిటల్ ఐ స్ట్రెయిన్, కంటి సంరక్షణ, మెరుగైన దృష్టి వంటి వాటిపై చర్చాగోష్ఠులు, కార్యశాలలు నిర్వహిస్తారు. గీతం ఆతిథ్య విభాగం, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, మానవ వనరుల విభాగం ప్రతినిధి, అకడిమక్స్ విభాగం అధికారులతో కలిసి ఈ ఒప్పంద పత్రాలను అందుకున్నారు. విన్ విజన్ తరఫున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కిన్నెర నిమ్మగడ్డ ప్రాతినిధ్యం వహించారు.

## నల్లగొండ స్వచ్ఛత హి సేవా పోస్టర్ ఆవిష్కరణ

**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 17 (నినాదం) :**స్వచ్ఛత హి సేవా పోస్టర్ ( గోడ పత్రిక)ను డి ఆర్ డి ఎ పి డి, వై. శేఖర్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈనెల 17 నుంచి అక్టోబర్02వరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి గ్రామంలో పారిశుధ్య మరియు పరిసరాల శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అందరూ ప్రతి సంవత్సరం లో కనీసం 100 గంటలు ప్రతి వారం లో 2 గంటల పాటు పారిశుధ్య పనులు పరిసరాల శుభ్రంగా ఉండాలని ప్రతి గ్రామం స్వచ్ఛత నిలయం గా ఉండాలని, అదేవిదంగా రేపటి నుండి నల్గొండ జిల్లాలోనీ అన్ని మండలాలలో, అన్ని గ్రామలలో అక్టోబర్ 2 తేది వరకు నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రవణ్ కుమార్ , డి వి ఓ %ఎష్ట్ర%. వేణు గోపాల్



రావు, ఏవో వెంకన్న మొయినుద్దీన్ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## విశ్వకర్మ జయంతి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నాచారం, సెప్టెంబర్ 17 (నినాదం) :** విశ్వకర్మ జయంతి సందర్భంగా మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీ ఫేజ్-1 గ్రౌండ్ లో విశ్వబ్రాహ్మణ సంఘం కాప్రా సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ లు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున, చైర్మన్ కేషోజు లక్ష్మీనారాయణ చారి, యజ్ఞ కమిటీ అధ్యక్షులు సద్గుణ చారి, కేసోజు శ్రీనివాస చారి, సమ్మని మురళీ చారి, శ్యాంసుందర్ చారి, సమ్మని సత్యనారాయణ చారి, మునుగంటి రాంప్రదీప్, అమ్మనబోలు శ్రీనివాస చారి, బ్రహ్మచారి, పాండు చారి, శంకర్, వెంకటాద్రి, వాసుచారి, భీష్మ చారి, పవన్ చారి, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**చింతపల్లి, సెప్టెంబర్ 17( నినాదం):** మండల కేంద్రంతో పాటు మండలంలోని వింజమూరు, కుర్మపల్లి,,గోడకొండ్ల, తీదేడు,దేవరకొండ పట్టణంలో విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు , వివిధ వృత్తులలో సేవలందిస్తున్న వారిని విశ్వ కర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముంజంపల్లి విద్యాధర్,సిహెచ్ కేశవాచారి, బుర్రకథ కళాకారుడు, గొల్లపల్లి మాజీ సర్పంచ్ బాణాల రంగాచారి, డాక్టర్ నల్ల నాగుల సోమయ్య, జగినాలపల్లి మురళి చారి, సుంకోజు భాస్కరాచారి, కాసుల అజయ్ చారి, తవ్వోజు బ్రహ్మచారి, కటకం లింగాచారి, వింజమూరు జగదీశ్వర చారి, బొడ్డుపల్లి జగన్ చారి, మారోజు



బ్రహ్మచారి, పాసోజు కృష్ణమాచారి, సిరిగద్దే భీష్మ చారి, వింజమూరు నరేష్, అశోక్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం





- స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్
- అక్టోబర్ 2వరకు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- మేడ్చల్ మల్కాజిగిరి వైద్య ఆరోగ్య అధికారి ఉమా గౌరి

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్17,(నినాదం):** కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోంది. భారత ప్రధానమంత్రి చేతుల మీదుగా దేశస్థాయిలో ప్రారంభమైన అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ ఉమా గౌరి ఆధ్వర్యంలో ఆల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంలో డిసిహెచ్ఎస్ సునీత, జిజిహెచ్ సూపరిండెంట్ శ రాధ , ఆల్వాల్ మున్సిపల్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రాం అధికారులు, స్పెషలిస్ట్ వైద్యులు, ప్రజా ప్రతినిధులు, పత్రికా ప్రతినిధులు కూడా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఆల్వాల్ పిహెచ్ సి వైద్యాధికారి డా. శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించగా, సిబ్బంది డాక్టర్ సుప్రియ, అనెగ్, శైలజ తదితరులు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 121 ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయబడ్డాయి. రోజుకు 11 శిబిరాలు జరుగుతాయి. ఇవి ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్లలో నిర్వహించడం జరుగుతుంది అని వైద్య అధికారులు తెలిపారు. శిబిరాల్లో అందించే సేవలు గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య పరీక్షలు, అవసరమైన మందుల పంపిణీ కౌన్సిలింగ్, ప్రసూతి, గైనకాలజీ, చిన్నపిల్లల, నేత్ర, దంత, చర్మ, ఈఎన్?టి, సైకియాట్రీ నిపుణుల వైద్య సేవలు, బీపీ, షుగర్, క్యాన్సర్, టిబి, హిమోగ్లోబిన్ సమస్యలపై పరీక్షలు. సలహాలుఅవసరమైతే పెద్ద ఆసుపత్రులకు రిఫరల్ సదుపాయం రక్తహీనత నివారణ, పోషకాహారంపై అవగాహన బలహీనంగా ఉన్న పిల్లలకు ప్రత్యేక చికిత్స మార్గనిర్దేశం కిశోర బాలికలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు మానసిక ఆరోగ్య నిపుణులచే ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుంది.

## కమ్యూనిస్టుల అసమాన పోరాట ఫలితమే తెలంగాణ విలీనం

### చింతకింది కుమారస్వామి



**నల్లబెల్లి సెప్టెంబర్ 17 (నినాదం):** నిజాం పాలనలోని దోపిడి అణచివేతకు ముగింపు పలికింది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారానే. ఆ పోరాటమే తెలంగాణను భారతదేశంలో విలీనం చేయడానికి ప్రధాన కారణమైందని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య వంటి అమర వీరుల త్యాగస్ఫూర్తితో వ్యాపించిన రైతాంగ పోరాటంలో 4 వేల మంది రైతులు, మహిళలు ప్రాణత్యాగం చేశారు. 10 లక్షల ఎకరాల భూమి పంచబడి వేలాది మంది జైలు పాలయ్యారు. ఈ పోరాటం బ్రిటీష్, నిజాం పాలనలను కూలద్రోసింది అన్నారు. నేటి రాజకీయ పార్టీలన్నీ అప్పటి దొరల, భూస్వాముల వారసులే. రూపాలు మారినా దోపిడి కొనసాగుతూనే ఉంది. ప్రజాస్వామ్యం ముసుగులో డబ్బు, మద్యంతో ఓట్లు కొల్లగొడుతున్నారు. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో సమాజ మార్పు కోసం యువత ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొద్దుల నరసయ్య, జక్కుల నరసింహస్వామి, దిండు భరత్, కోల లింగయ్య, గాజుల రాజేందర్, ఒడ్డాల కుమారస్వామి, చింత వెంకన్న, గాజుల రాజమౌళి, గొర్రె రమేష్, ముస్తఫా పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం పోస్టర్ ఆవిష్కరణ

**ఎల్కతుర్తి సెప్టెంబర్17(నినాదం):**తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని బుధవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం కామెర లక్ష్మణ్ మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం కారంచేడు, చుండూరు, వేంపేట లో జరిగిన దళితులపై దాడులకు వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు నిర్వహించి బలహీన వర్గాల ప్రజలకు సంఘం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ నెల 21న హనుమకొండ అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్ట్స్ కాలేజ్ వరకు యాత్ర ఉంటుందని అనంతరం ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తారని అంబేద్కర్ వాదులు యువకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు సాతూరి చంద్రమౌళి, కడారి మురళి, గొర్రె దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డికి మానసిక స్థితి బాగోలేదు

**ఆరోపణలు కాదు,ఆధారాలు ఏవీ.?**
**నిజాయితీ ఉంటే ముగ్గురు ఎంపీల పేర్లు చెప్పాలి..**
**సీజో ఫెర్నియా అనే మెంటల్ డిసాస్టర్ జబ్బుతో బాధపడుతున్న ఎమ్మెల్యే**
**కౌశిక్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడిన ప్రణవ్**





**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (నినాదం) :** కౌశిక్ రెడ్డి సీజో ఫెర్నియా అనే మానసిక జబ్బుతో బాధపడుతున్నాడని,వెంటనే కౌశిక్ రెడ్డిని దవాఖానలో చూపించాలని వారి కుటుంబసభ్యులను కోరారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజా పరిపాలన దినోత్సవం భాగంగా జాతీయ జెండాను ఎగురవేసి ఆనాటి రజాకార్ల నుండి పోరాడిన పోరాట యోధులనుగుర్తు చేసుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు.వారు మాట్లాడుతూ స్కూల్ పిల్లాడికంటే చిన్నవాడిలాగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతున్నాడని,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు,రాష్ట్ర అభివృద్ధి,రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కలుస్తామని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసే కౌశిక్ రెడ్డి దమ్ముంటే ఆధారాలు చూపెట్టాలని అన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎందుకు ఓటు వేయలేదో చెప్పాలని,ఒక తెలుగువాడిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇవ్వాల్సింది పోయి అసలు ఎన్నికకే దూరంగా ఉండి రాజకీయాలు చేయడం చూస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ఎంత అక్కసుతో ఉన్నారో అర్థం అవుతుందని అన్నారు.అవినీతి గురించి, స్కాంల గురించి బీఆర్ఎస్ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్,కవిత నే చెప్పారని,హుజురాబాద్ లో రెండేళ్లు ఎమ్మెల్సీగా ఉండి ఒక్క కమిటీ వేయకుండా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన కౌశిక్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడడం సిగ్గు చేటని,తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ,ఆలయాల,పార్టీ కమిటీలను నియమించామని ఇది కౌశిక్ రెడ్డికి మాకు ఉన్న తేడా అని అన్నారు.అంతేకాకుండా ఉద్యమ పార్టీగా మొదలెట్టి రాజకీయ పార్టీగా మారిన తర్వాత దేశంలోనే అత్యంత డబ్బు కలిగిన ప్రాంతీయ పార్టీగా ఎలా ఎదిగింది బిఆర్ఎస్ నాయకులు చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిగా తెలంగాణ ను దోచుకొని భారత రాష్ట్ర సమితిగా దేశాన్ని దోచుకోవడానికి బయలుదేరితే రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పి ప్రతిపక్షానికి కూర్చోబెడితే పార్లమెంట్ ఎన్నికల్లో ఇంటికే పరిమితం చేశారని అన్నారు. ఇకపై భారత రాష్ట్ర సమితిని బోగస్ రాష్ట్ర సమితిగా నామకరణం చేయాలని అన్నారు.కౌశిక్ రెడ్డి వన్ టైం ఎమ్మెల్యే అని,హుజూరాబాద్ భవిష్యత్ కాంగ్రెస్ పార్టీదేనని,ఆరోపణల కంటే అభివృద్ధిలో పోటీ పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దశలవారీగా ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం : పియుసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం) :** స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యకు దశలవారీగా శాశ్వత పరిష్కారం చూపుతామని పియుసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలపై అలాగే చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో పర్యటించి, రోడ్డు పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారంతోపాటు అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్నారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సాంబశివరావు, అంకారావు, అబ్దుల్ రహమాన్, రాములు యాదవ్, సత్యం, భుజంగం, అప్పలరాజు, ముక్తార్, నర్సింహ, కృష్ణ యాదవ్, రవి, భాస్కర్, మహేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిపాలన అస్తవ్యస్తం..!

**ప్రజా పతినిధుల భజనకే ప్రాధాన్యత..!**
**ప్రజలతో కలిసి పనిచేయని పరిస్థితి..!**



**జగిత్యాల ప్రతినిధి (నినాదం) :** జిల్లాలో అడ్మినిస్ట్రేషన్ కొరవడింది ...ప్రజా ప్రతినిధుల భజన .. పైరవీలతో వచ్చిన పనులు చేయడం తప్ప మరోటి లేదు...! జిల్లాలో అవినీతి పెచ్చరిల్లుతుంది. ప్రభుత్వ విభాగాల్లో పైసలు లేనిదే పని కావడం లేదు. సామాన్య ప్రజలు ప్రతి సోమవారం ప్రజావాణి ముందు క్యూ కడుతున్న సమస్యలకు పరిష్కారం దొరకడం లేదు. ఒక వికలాంగుడు తమ సమస్య పరిష్కారం కోసం కలెక్టరేట్ ప్రజావాణి గేటుకు అడ్డంగా పడుకున్న ఆ దివ్యాంగున్ని దాటుకుంటూ పోయిన కలెక్టర్ కనీసం సమాధానం చెప్పకపోవడం జిల్లా పరిపాలన ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అధికారులకు కలెక్టర్ కు మధ్య ఇంత వరకు సమన్వయం కొరబడిందని చర్చ నడుస్తుంది. జిల్లా అధికార యంత్రాంగం తో కలెక్టర్ కలిసి పని చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు. కానీ సంవత్సర కాలంగా అధికారులతో ఇంట్రాక్ట్ కావడం జరగలేదనేది ప్రధాన విమర్శ. కేవలం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధుల ఆదేశాలు అమలు చేయడం తప్ప మరోటి లేదనే విమర్శలు ఉన్నాయి. మొక్కుబడిగా అప్పుడప్పుడు ఆసుపత్రులు గురుకుల పాఠశాల సందర్శించి ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప మరొక అంశమే లేదనేది సర్వత్ర వెలబడుతున్న అభిప్రాయాలు. జిల్లా ఏర్పడినప్పుడు బాధ్యతలు చేపట్టిన అప్పటి కలెక్టర్ శరత్ జిల్లాపై తనదైన మార్కు వేశారు. అన్ని ప్రభుత్వ విభాగాల్లోనీ శాఖధిపతులతో ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ కలుపుగోలుగా మాట్లాడుతూ ప్రజలకు మేలు జరిగే విధంగా అనేక చర్యలు తీసుకున్నారు ఇప్పటివరకు అవే ఫలితాలు కొనసాగుతున్నాయి. కలెక్టర్లు మారుతున్న అడ్మినిస్ట్రేషన్ చేయలేని దుస్థితి . కలెక్టర్ ఆస్పత్రులు సందర్శించినప్పుడు కేవలం రికార్డుల పరిశీలన అధికారుల అటెండెన్స్ చూసుకొని తిరిగి వాహనం ఎక్కి వచ్చేస్తున్నారు ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లను పలకరించి మందులు అందుతున్నాయా సేవలు ఏ విధంగా ఉన్నాయి అనే విషయం పూర్తిగా మర్చిపోతున్నారు దీంతో ఆసుపత్రుల సిబ్బంది అధికారులు రికార్డులు సరిచేసి ఇష్టానుసారంగా వ్యవధిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలో అవినీతి పేట్రేగిపోతుంది ప్రతిరోజు చిన్నాచితగా స్కాం బయటపడుతుంది డిజిల్ నుంచి మున్సిపల్ రెవెన్యూ శాఖ వరకు పూర్తి అవినీతిలో కూడుకుపోయింది దీని అంతటికి కారణం స్థానిక ఎమ్మెల్యే అవినీతి అధికారులను వెనుకేసుకోస్తూన్నారనే విమర్శలు బలంగా వినబడుతున్నాయి. ప్రజా ప్రతినిధులకు నొప్పి రాకుండ పరిపాలన చేద్దామంటే పరిపాలన ప్రజలకు దూరం కావడమే అవుతుంది.. ప్రజలకు మంచి చేస్తామని జిల్లా మెజిస్ట్రేట్ స్థానంలో కూర్చున్న అధికారులు ప్రజాప్రతినిధుల భజన చేస్తే నిరుపేదలకు అట్టడుగు వర్గాలకు పూర్తి అన్యాయమే జరుగుతుంది ఇప్పుడు జగిత్యాల జిల్లాలో కూడా జరుగుతున్నది ఇదే. 10 నుంచి 15 ఏళ్లుగా ఒకే శాఖలో తిష్ట వేసుకున్న అది కారులను కదపాలంటే కలెక్టర్ కే సాధ్యం కాక పోతే నిర్ణయం ఇంకెవరు తీసుకోవాలి. ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ల కు విశేషా అధికారాలు ఉంటాయి ఇక్కడ ఎందుకు పనిచేయడం లేదనేది ప్రధాన సమస్య జిల్లాలో ప్రభుత్వ విద్య పర్యవేక్షణ కొరబడి అపసోపాలు పడుతుంది. పాఠాలు చెప్పాల్సిన పంతులు లెక్చరర్లు యూనియన్ల పేరుతో రోజుల తరబడి బలాదురుగా తిరుగుతున్నారు. కవులు కళాకారులమంటూ బడి సమయాల్లో కలెక్టరేట్లో దర్శనమిస్తున్నారు. బడి వేళలో కలెక్టర్ ముందే పంతులు తిరుగుతున్న ప్రశ్నించకపోవడం నిజంగా విచారకరమే. విద్యార్థుల బోధన కన్నా ఇతర పనులేమీ ఎక్కువ కాదు ఈ చిన్న లాజిక్ మరిచి పోయిన జిల్లా ఉన్నతాధికారి మౌనంగా జిల్లాకు అతిథిగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో సమయపాలన లేదు జూనియర్ కళాశాలలో సమస్యలు నెలకొన్నాయి కనీసం నెలకు ఒకసారైనా జూనియర్ కళాశాలలను సందర్శించిన దాఖలాలు లేవు. 2024 ఆగస్టులో ప్రభుత్వ ఇచ్చిన జీవో ప్రకారం జిల్లాలో పనిచేస్తున్న తహసీల్దారులు ఆర్డీవోలు అడిషనల్ కలెక్టర్లు ఏదో ఒక రోజు జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలో భస చేయాలనేది ఈ జీవో సారాంశం ఇప్పటివరకు ఈ జీవో జిల్లాలో అమలు కాకపోవడం నిజంగా ఈ జిల్లా ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమే. పరిపాలన సామర్థ్యం తెలియని అధికారులను తీసుకొచ్చి కూర్చుండ పెడుతున్నారు నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్ పర్యటనలు చేస్తున్న ఫలితాలు ఇవ్వడం లేదు. ప్రజలతో మీడియాతో ఇంట్రాక్ట్ అయి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా పరిపాలన చేస్తే ప్రజలకు సౌలభ్యంగా ఉంటుంది కానీ తామేదో ప్రజలకంటే అతీతులమని ఆకాశం మీద నుంచి ఊడిపడ్డట్లు వ్యవహరిస్తే జిల్లా ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. జగిత్యాల జిల్లాలో ఇదే జరుగుతుంది. గతంలో పనిచేసిన కలెక్టర్ శరత్ ఇప్పటికీ ప్రజల జ్ఞాపకం చేసుకుంటున్నారంటే అధికారులకు మంచి స్నేహితుడిగా ఉన్నాడంటే ఆయన వ్యవహరించిన తీరు అడ్మినిస్ట్రేషన్ పకడ్బందీగా ఉండడంతోనే ఇప్పటికీ కలెక్టర్ శరత్ పేరు సర్వత్ర వినిపిస్తుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రజలతో ఇంట్రాక్ట్ అయి సమస్యలు తెలుసుకుని ప్రజా ప్రతినిధుల భజన పక్కన పెట్టి మసులుకుంటే అడ్మినిస్ట్రేషన్ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయనేది సర్వత్ర వినిపిస్తున్న అభిప్రాయాలు.

## ఆరోగ్యవంతమైన కుటుంబం కోసం స్వస్థ్ నారి స్వశక్తి పరివార్

**పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి.**



**చేవెళ్ల సెప్టెంబర్ 17 (నినాదం):** ఆరోగ్య వంతమైన శక్తివంతమైన కుటుంబం కోసం స్వస్థ నారి స్వశక్తి పరివార్ కార్యక్రమాన్ని పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం ప్రారంభించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కేజిఆర్ గార్డెన్లో ఈ కార్యక్రమం ప్రారం భోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమాన్ని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ ఆరోగ్యం బలపడితేనే కుటుంబం సుస్థిరంగా నిలుస్తుందని అన్నారు. ఆరోగ్యవంతమైన మహిళ కుటుంబానికి బలం, సమాజానికి శక్తి అవుతుందని పేర్కొన్నారు. మహి ళలకు పౌష్టికాహారం, వైద్య సదుపాయాలు అందించడంతో పాటు వారిలో ఆరోగ్య అవగాహన పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న వైద్య నిపుణులు మహిళల ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు కోసం పాటించాల్సిన ఆహారపు అలవాట్లు, జీవన శైలి మార్పులపై సూచనలు చేశారు.

## వెల్గటూర్‌లో నూతన హోటల్ ప్రారంభం




**వెల్గటూర్,సెప్టెంబర్17(నినాదం):** వెల్గటూర్ మండల కేంద్రంలో బోజన ప్రియుల సౌకర్యార్థం,అందరికీ అందుబాటులో బుధవారం ఉదయం అట్టహాసంగా పూజా కార్యక్రమాలతో నూతన హోటల్ ప్రారంభమైంది.మండల కేంద్రంలోని రాష్ట్ర రహదారి లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయానికి ప్రక్కన ఆద్య ఉడిపి హోటల్ పేరుతో టీ,టిఫిన్,బోజన సౌకర్యాలను కస్టమర్లకు కల్పిస్తూ.. మునుపటి ఉడిపి హోటల్ స్థానంలో సరికొత్తగా ఇంటి రుచులతో నూతనంగా హోటల్ ప్రారంభం అయింది.శుచి,శుభ్రతతో కూడిన నాణ్యమైన టిఫిన్,భోజనాలను కస్టమర్లకు అందిస్తూ.. నిత్యం సేవలు అందిస్తామని హోటల్ ప్రతినిధులు కుశనపల్లి రాజేష్,ద్యావనపల్లి అశోక్ తెలిపారు.మండల కేంద్రంలో నాణ్యమైన టిఫిన్,భోజనాలను కస్టమర్లకు అందించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా హోటల్ ప్రతినిధులు రాజేష్,అశోక్ పేర్కొన్నారు.మండల కేంద్రంలో నూతనంగా హోటల్ ప్రారంభం కావడంతో మండల కేంద్రానికి పలు పనులు,కార్యాలయాలకు వచ్చే ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.హోటల్ ప్రారంభోత్సవానికి ప్రజలు,నాయకులు,యువత అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## కోతులో వైపు కుక్కలో వైపు : పరేషాన్ లో మల్యాల జనం



**మల్యాల,సెప్టెంబర్ 17 (నినాదం):** కోతులు కుక్కలతో మల్యాల ప్రజలు పరేషాన్ అవుతున్నారు కోతులు వైపు కుక్కలు వైపు కోరుకుంటున్నాడంతో ఊళ్లో ఒంట రిగా ప్రయాణం చేయాలన్న కుక్కలకు భయపడుతుండగా ఇంటివద్ద ఏ క్షణంలో కోతులు దాడి చేస్తాయో ఏమోనని ప్రజలు దినదిన గండంగా బతికేడు స్తున్నారు. కోతులు, కుక్కలు ప్రజల ప్రాణాలు తీస్తున్న పాలకులు గాని అధికారులు కానీ స్పందించకపోవడంతో ఊళ్లో ఎలా ఉండడమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రసిద్ధి కొండగట్టు కావడంతో ఇతర ప్రాంతాలలో కోతులను పట్టుకున్న వారు దిగువ కొండగట్టులో వాటిని వదిలేయడంతో ఇప్పటికే కొండగట్టు వద్ద ఉన్న కోతులు కొత్తగా వచ్చిన కోతులు అక్కడ ఉండనివ్వకపోవడంతో అవి నేరుగా మల్యాలకు వస్తున్నాయి. ఎటుచూసినా గుంపులకు గుంపులు వందలాది కోతులు ఉండడంతో బయట ఏ వస్తువు కూడా పెట్టుకునే అవకాశం లేకుండా పోయింది. పిల్లలు స్కూల్కు వెళ్లాలన్న మహిళలు ఏదైనా వస్తువులు తీసుకొని రావాలన్న కోతుల భయానికి బయటకు వెళ్లడం మానేశారు. విద్యార్థుల పుస్తకాలు బ్యాగులను సైతం కోతులు ఎత్తుకపోవడంతో తమ పిల్లలను ఒంటరిగా పాఠశాలకు పంపియాలంటే ప్రజలు జంకుతున్నారు. ఎలాగైనా సరే కోతులు లేకుండా చేయాలని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సత్యం చిత్రపటానికి పాలాభిషేకం



**మల్యాల, సెప్టెంబర్ 17 (నినాదం):** మల్యాల బ్లాక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి బుధవారం కాంగ్రెస్ నాయకులు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్నకొండ నుండి మల్యాల అడ్డరోడ్డు వరకు దాదాపు 35 కిలోమీటర్ల సింగిల్ రోడ్డుకు డబుల్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టేందుకు రూ 50 కోట్లు మంజూరి చేసిన సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి -శ్రీనివాస్ గౌడ్, దారం ఆది రెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగరపు తిరుపతి, తక్కలపల్లి సింగల్ విండో చైర్మన్ తొట్ల చంద్రశేఖర్, మ్యాక లక్ష్మణ్, అగంతపు వంశీధర్, ముప్పారపు సాగర్, వీరబత్తిని ప్రసాద్, దిండు ప్రవీణ్, ఎండి ఇమామ్, పొన్నం మల్లేశం, నల్లపు మల్లేశం, బాలే శ్రీనివాస్ ,మిలిటరీ శ్రీనివాస్? తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

**భార్య మరణం తట్టుకోలేక భర్త ఆత్మహత్యాయత్నం**





**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని లెక్చరర్ కాలనీలో నివాసం ఉంటున్న దిడ్డి శ్రీదేవి(53) అనే వివాహిత మహిళ అనుమానాస్పద స్థితిలో సోఫాలో మృతి చెందింది. మృతురాలి తల్లి తీరుపతమ్మ తెలిపిన వివరాల ప్రకారం లెక్చరర్ కాలనీకి చెందిన దిడ్డి సుధాకర్ తో గత ముప్పై నాలుగు సంవత్సరాల క్రితం వివాహము జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. కుమారుడు విదేశాలలో ఉండగా కూతురు హైదరాబాదులో ఉంటుంది. బుధవారం తెల్లవారుజామున శ్రీదేవి సోఫాలో అచేతన స్థితిలో ఉండి మృతిచెందగా ఈ విషయాన్ని తెలుసుకున్న భర్త దిడ్డి సుధాకర్ తన భార్య లేకుండా తన జీవితాన్ని కొనసాగించలేనని భావించి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నా నికి పాల్పడ్డాడు. గమనించిన పక్కింటి వారు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తు న్నారు. కాగా మృతురాలి భర్త సుధాకర్ మాట్లాడుతూ తన భార్యకు తెల్లవారు జామున గుండెపోటు రావడంతో మృతి చెందిందని తాను లేకుండా ఉండలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నా నికి పాల్పడినట్టు పేర్కొన్నారు. గత కొద్ది మాసాల క్రితం జమ్మికుంట పట్టణానికి చెందిన ఓ వ్యక్తికి డబ్బులు ఇవ్వడం వల్లనే భార్యాభర్తలు ఇరువురి మధ్యన గొడవలు జరుగుతున్నాయని ప్రచారం జోరుగా కొనసాగుతుంది. మృతురాలి తల్లి తిరుపతమ్మ తన కూతురు మృతికి అనారోగ్యము కారణమా.. లేక మరే ఇతర కారణాల వలన మృతి చెందిందా అనే అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, సెప్టెంబర్17 (నినాదం) :** తెలంగాణ ఉద్యమ కారుల పోరం ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ 8 సంవత్సరాల క్రితం ప్రారంభమైన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నలుగురు తోని స్థాపించడం జరిగిందని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మండల కమిటీలు జిల్లా కమిటీలు రాష్ట్ర కమిటీలు నిర్మాణం చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా టఫ్ ఆధ్వర్యంలో హైదరాబాదులో అమరవీరుల స్థూపం దగ్గర ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని కరీంనగర్ నుండి వేములవాడ వరకు పాదయాత్ర చేశామని తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి 21నెలలు అవుతుందని ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులు రావుల రాజబాబు మండల అధ్యక్షుడు ఆరే రమేష్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి రాజీవ్ తాడం దిలీప్ రేణిగుంట్ల రవీందర్ కంకణాల సమ్మిరెడ్డి రామ్ రాంబాబు బాపురావు మల్లేష్ భూమిరెడ్డి తదితరులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## మై భారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

**కరీంనగర్, సెప్టెంబర్ 17(నినాదం) :** మై భారత్ , యువతరం యూత్ అసోసియేషన్ సదాశివ పల్లి ఆధ్వర్యంలో బుధవారం రోజున ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద పీజీ కళాశాలలో వికాస్ దివాస్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీ , ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి ఎస్ శ్రీనివాస్ బహుమతులు అందజేశారు . వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి ఏ.సర్వజిత్, ద్వితీయ బహుమతి బి. సాత్విక ,తృతీయ బహుమతి సాయి తన్మయి గెలుపొందారు,ఉపన్యాస పోటీలో ప్రథమ బహుమతి వివేక్, ద్వితీయ బహుమతి ప్రసంజిత్ , తృతీయ బహుమతి ఎస్. దుర్గ భవాని, గెలుపొందారు. గెలుపొందిన వారికి బహుమతులు వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ , యువతరం యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు బుసరాకేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధనపురి సాగర్ లతోపాటు కళాశాలవిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అవ్వ బాగున్నావా ప్రణవ్ ఆత్మీయ పలకరింపు



**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్ కమలాపూర్ మండల కేంద్రంలో పర్యటిస్తున్న క్రమంలో ఓ అవ్వను ప్రణవ్ ఆత్మీయంగా పలకరించారు. ప్రణవ్ తన వాహనంలో ప్రయాణం చేస్తున్న సమయంలో తన వైపే వస్తున్న ఓ అవ్వ నువ్వు చూసి తన బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రణవ్ ను చూసిన ఆనందంలో అవ్వ సంతోషంతో ఆయనను ఆశీర్వదించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడగగా సన్న బియ్యం,ఉచిత విద్యుత్ వస్తుందని వాటి ద్వారా లబ్ధి చేకూరుతుందని తెలిపింది.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్



**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో ఇటీవల మృతి చెందిన రాంపల్లి వెంకటలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్. వెంకటలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఈ విషయం స్థానిక నేతల ద్వారా తెలుసుకున్న ప్రణవ్ బుధవారం వెంకటలక్ష్మి నివాసానికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ సీనియర్ నాయకులు దేశిని కోటి పొన్నగంటి మల్లయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు రాహుల్ పంజాల అజయ్ పాతకాల అనిల్ ఆడెపు దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రభుత్వానికి అండగా నిలవాలి

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ**



**కరీంనగర్, సెప్టెంబర్ 17(నినాదం) :** తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు, చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ , సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు హాజరుకాగా, పార్టీ శ్రేణుల సమక్షంలో డా.కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించినారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, 1948 లో హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగింది, నాటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ నాయకత్వంలో, రక్షణ శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో నిజాం సర్కార్ మెడలు వంచి హైదరాబాదును భారతదేశంలో విలీనం చేసిన తర్వాత, 12 సంవత్సరాల క్రితం కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ లాంటి వారితో పాటు ఎంతోమంది పోరాట యోధులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తమ ప్రాణాలను అర్పించి నేడు మనకు స్వేచ్ఛ వాయువులను అందించారు.. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఏ విధంగా అతలాకుతలం అయిపోయిందో అప్పుల ఊబిలో కూరుకుపోయిందో ప్రజలందరికీ తెలుసు, ఆర్థిక వ్యవస్థలో చిన్నభిన్నం అయిపోయిన తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడే నాటికి ఈ రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలన వైఫల్యాల వల్ల రెండు లక్షల ఆదాయం ఉంటే ఎనిమిది లక్షల అప్పు ఉంది, అయినప్పటికీ ఈ పరిస్థితుల్లో ప్రజా పాలనను కొన సాగిస్తూ ప్రజలకు సంక్షేమ ఫలితాలను అందజేస్తూ అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి రాష్ట్ర ప్రజలంతా అండగా నిలవాలని, ప్రభుత్వానికి సహకరించాలని కోరుతూ మరోసారి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ఘన నివాళులర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, పత్తి మధుకర్ రెడ్డి, విక్టర్, అహమ్మద్ అలీ, కుర్ర పోచయ్య, వెన్నం రజిత రెడ్డి, షబానా మహమ్మద్, హనీఫ్, హస్తపురం తిరుమల, బండారి తిరుపతి గౌడ్, కల్వల రామ్ చందర్, యనమల మంజుల, శ్రీరాముల రమేష్, ముల్కల కవిత యోనా, నూనె గోపాల్ రెడ్డి, నిహాల్ అహ్మద్, మాదాసు శ్రీనివాస్, చింతల కిషన్, మహమ్మద్ చాంద్, హసీనా, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పర్వత మల్లేశం, జ్యోతి శిల్ప, అడపసాగర్ కరీం తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు ప్రధాని మోదీ

**ప్రధాని మోదీ కి కరీంనగర్ జిల్లా బిజెపి పక్షాన 75వ జన్మదిన శుభాకాంక్షలు**

**జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**కరీంనగర్, సెప్టెంబర్ 17(నినాదం) :** భారత ప్రధాని నరేంద్ర మోది ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా నిలిచారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. సేవా పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్వాడ జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, దురుశెట్టి సంపత్ ల ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ వైశ్య భవన్లో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు, మోదీ అభిమానులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. దాదాపు 75 యూనిట్ల రక్తదానాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఈ సందర్భంగా అందించారు. ఇట్టి రక్తదాన శిబిరాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా బిజెపి కరీంనగర్ జిల్లా పక్షాన ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. సాధారణ వ్యక్తిగా ప్రయాణం మొదలుపెట్టిన మోదీ దేశ అత్యుత్తమ పదవిని చేపట్టి ఎన్నో రికార్డులు సృష్టించారని తెలిపారు. ముఖ్యంగా ప్రధాని మోదీ 2014, 2019, 2024 లో మూడు వరస లోక్ సభ ఎన్నికల్లో సాధించిన తొలి కాంగ్రెసేతర నాయకుడిగా చరిత్ర సృష్టించారన్నారు. ఈ విజయం మోదీని జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీతో సమానంగా నిలిపిందని తెలిపారు. ముఖ్యంగా 2025 జూలై 24 నాటికి ప్రధాని మోదీ 4078 రోజులు నిరంతరంగా పదవిలో ఉండి ఇందిరాగాంధీ 4077 రోజుల రికార్డును బ్రేక్ చేశారని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి మోదీ అంతర్జాతీయంగా అత్యధికంగా గౌరవాలు పొందిన భారత ప్రధానిగా రికార్డు సృష్టించారని , ఇప్పటివరకు 18 దేశాలు మోదీ కి ఆయా దేశాల అత్యున్నత పౌర పురస్కారాలను అందించాయన్నారు. ఇలాంటి పురస్కారాలు ఇంతకుముందు ఏ ప్రధానికి దేశంలో దక్కలేదని ఇది కూడా ఒక రికార్డు లాంటిదేనన్నారు. ప్రధాని మోదీ గొప్ప దేశభక్తుడని , నిరంతరం దేశం కోసమే ఆలోచన చేస్తూ, భారతదేశ దిశ దశ ను మార్చడానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దడానికి అనేక సాహసోపేత , సాహస నిర్ణయాలు తీసుకొని ముందు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రధాని మోదీ పాలనలో ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయన్నారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, సేవా పక్వాడ కన్వీనర్ ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి ,పుప్పాల రఘు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, సేవా పక్వాడ కో కన్వీనర్ దురుశెట్టి సంపత్ , నాయకులు దూబల శ్రీనివాస్, ఎన్నం ప్రకాష్ , బల్బీర్ సింగ్ , గుజ్జ శ్రీనివాస్ , సిద్ధి సంపత్ , రాజు , తణుకు సాయి, పాదం శివరాజ్, మహిపాల్ రెడ్డి , కైలాస నవీన్ , వినోద్ , అక్షయ్ , గాజుల స్వప్న లతోపాటు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు , పట్టణ బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమిపూజ



**సిద్దిపేట(చిన్నకోడూరు)నినాదం :** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలో బుధవారం చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్, ముదిరాజ్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు పిన్నింటి అబ్బిరెడ్డి, సీనియర్ నాయకులు పానుగంటి రమేష్ , పానుగంటి రమేష్, ఎండి సాదిక్, పంపరి కనకయ్య, రాచకొండ బిక్షపతి, బంక పోషయ్య, దాతలు గొల్లపెల్లి మల్లారెడ్డి, కర్నే కన్న రెడ్డి, సుంచు రమేష్, బీరయ్య, పెసరి భాస్కర్, ఇట్టబోయిన శ్రీకాంత్, రజక సంఘం అధ్యక్షులు కర్రోళ్ల నర్సింహులు, మిద్దెల శ్రీనివాస్, సంఘం సభ్యులు కర్రోళ్ల కనకయ్య, తోటపల్లి రాజేష్, మిద్దెల సంతోష్, రేపాక పోషయ్య మిద్దెల లక్ష్మీపతి, చౌదారం చెంద్రం, శ్రీనివాస్, యాదగిరి, లింగం, ప్రభాకర్, రమేష్, బిక్షపతి, యాదగిరి, రాములు, తదితరులు పాల్గొన్నారు

## జ్యోతిష్మతి విద్య సంస్థలపై విచారణ చేపట్టాలి

**ఫ్లీజ్ రియంబర్స్ మెంట్ డబ్బులు రద్దు చేయాలి.**

**ఫ్రీ సీటు వచ్చిన విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేసిన యజమాన్యం పై చర్య తీసుకోవాలి**

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్**



**కరీంనగర్, సెప్టెంబర్ 17(నినాదం) :** జ్యోతిష్మతి విద్యా సంస్థలపై యజమాన్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారిని నియమించి విచారణ చేపట్టి నిజమైన నిరుపేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్. స్కాలర్షిప్ల నిధులు చెల్లించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఫ్రీ సీటు వచ్చిన విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేసి మానసికంగా ఇబ్బందులకు గురి చేసిన యజమాన్యంపై చర్యలు చేపట్టి. జ్యోతిష్మతి విద్యాసంస్థలు ప్రభుత్వానికి నిబంధనకు వ్యతిరేకంగా నడుస్తున్నాయని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ జగతిష్మతి విద్యా సంస్థకు కేటాయించిన డబ్బులను నిలిపివేసి విచారణ చేపట్టి అసలైన విద్యార్థులు ఉంటేనే కాలేజీకి డబ్బులు చెల్లించాలి అని లేకుంటే విద్యా సంస్థలను మొత్తం సీజ్ చేసి యజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయలు ఫీజు రీయింబర్స్ మెంట్ .స్కాలర్షిప్ ల పేరుతో జ్యోతిష్మతి విద్య సంస్థల యజమాన్యం అక్రమంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయలు తీసుకుంటుందని మండిపడ్డారు. జ్యోతిష్మతి విద్య సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎలాంటి విద్య అర్హత లేకుండా అర్హతలు లేని ఉద్యోగులను నియమించు కున్నారని కాలేజీలను నడిపిస్తున్నారు. జ్యోతిష్మతి విద్యాసంస్థలలో చదువుకుంటున్న విద్యార్థుల నుండి లక్షల కోట్ల రూపాయలను దోచుకున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జ్యోతిష్మతి విద్యాసంస్థలపై విచారణ చేపట్టి జ్యోతిష్మతి యజమానిపై క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపాలని, కాలేజీలను సీజ్ చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జ్యోతిష్మతి విద్యాసంస్థలపై ప్రత్యేక అధికారిని నియమించి విచారణ చేపట్టి ప్రభుత్వం నుండి భారీగా కోట్లాది రూపాయలను స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ పేరుతో డబ్బులు ప్రభుత్వం నుండి తీసుకున్న డబ్బులను రికవరీ చేయించాలని కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**అల్వాల్, సెప్టెంబర్ 17( నినాదం) :** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ వార్డు ఆఫీసు దగ్గర మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ జెండా ఆవిష్కరణ చేసి శానిటేషన్ లేబర్స్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ,బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, గుండా నిరంజన్, సత్య మూర్తి,బాబు సత్యనారాయణ కిషోర్ బ్రహ్మయ్య, రాము,రత్నభూషణ్ రావు,సోమయ్య,లక్ష్మీ,సంపత్ గౌడ్,రాందాస్ సంతోష్ ముదిరాజ్, కన్నా, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కార్యాలయంలో.. జాతీయ జెండా ఆవిష్కరించిన ఏమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17 (నినాదం) :** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. అనంతరం జాతీయ గీతాలపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, తాజా మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అల్మాస్‌గూడ మధురానగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం



**మహేశ్వరం సెప్టెంబర్ 17 (నినాదం) :** అల్మాస్‌గూడ 26వ డివిజన్ మధురానగర్ కాలనీలో ఆర్ బి ఎల్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, వైద్య సలహాలు అందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఏమిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కోశాధికారి సిరందాస్ వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ గుమ్మకొండ పురుషోత్తం రెడ్డి, కాలనీ వాసులు సదానందం, సురేష్, శ్రీనివాస్ యాదవ్, రాహుల్, రవితేజ తదితరులు పాల్గొన్నారు. కాలనీ అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తున్న లక్ష్మణ్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, “ఇలాంటి వైద్య శిబిరాలు ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఎంతో మేలుచేస్తాయి. సమాజ సేవలో ముందుండే ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు” అని అన్నారు.

# మల్యాల -పెగడపల్లి రోడ్డు పూర్తిస్థాయి పనులకు మోక్షం ఎప్పుడో ?





**మల్యాల ,సెప్టెంబర్ 17( నినాదం):** మల్యాల మండల కేంద్రం అంగడి బజార్ నుండి పెగడపల్లి మండలానికి వెళ్లే పురాతన తాళ్ల మండవ రహదారి పట్టించుకునే నాయకులు కరువయ్యారు. పాత తాలూకా కేంద్రమైన మల్యాల రోడ్లు కాస్త వెనుక పడ్డట్లు ఉన్నాయి .నాయకులు మారిన ఈ రహదారులకు పట్టించుకునేవారు కరువయ్యారని స్థానికులు చెప్పుకొస్తున్నారు. మల్యాల బ్లాక్ చౌరస్తా నుండి పెగడపల్లి వరకు డబ్బులు రోడ్డు నిర్మాణ పనులు అంతంత మాత్రం మిగిలి ఉన్నాయి. ఉన్న రోడ్డు తీశారు కంకర వేసి తూతూ మంత్రంగా మధ్యలో వదిలేశారు. గత ప్రభుత్వంలో తాటిపల్లి నుండి మల్యాల బ్లాక్ వరకు డబుల్ రోడ్డు పనులు చేపట్టిన కానీ ఇదే రోడ్డుకు రెండవసారి కూడా ఆర్నకొండ నుంచి మల్యాల అడ్డరోడ్ వరకు డబుల్ రోడ్డుకు 50 కోట్లు నిధులు మంజూరు అయినవి కానీ మల్యాల అంగడి బజార్ నుండి తాళ్ల మండల వరకు పెగడపల్లి మండలానికి కలిసే రోడ్డు అలాగే బ్లాక్ చౌరస్తా నుండి బైపాస్ రోడ్డు తక్కల్లపల్లి వరకు రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసి ఈ రోడ్లను కూడా పూర్తిస్థాయిలో ప్రజలకు వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**వేములవాడ, సెప్టెంబర్ 17 (నినాదం) :** రాజన్న సిరిసిల్ల వేములవాడ పట్టణంతో పాటు నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించా రు. రాజన్న ఆలయంలో ప్రజాపాలన దినోత్సవం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవ స్థానం లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఆలయ ఈవో రమా దేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విమోచన దినోత్సవం అధికారికంగా జరపకపోవడం సిగ్గుచేటు



**వేములవాడ, సెప్టెంబర్ 17 (నినాదం) :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా జరపకపోవడం సిగ్గుచేటు అని బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ అన్నారు. వేములవాడలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం ముస్లిం ఓట్ల గురించి ఓటు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్, గోపు బాలరాజు, పిన్నింటి హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యం

**జిల్లా ప్రధాన కార్యదర్శిగా కడారిఅశోక్ రావు**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 17(నినాదం):** పెద్దపల్లి జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలో పేతం చేయడమే తన లక్ష్యమని నూతన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు స్పష్టం చేశారు. సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామా నికి చెందిన కడారి అశోక్ రావు నియామకం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. ఆయ న మాట్లాడుతూ, తనకు జిల్లా ప్రధాన కార్యదర్శి నియమకానికి సహకరించిన కేంద్ర హెూం శాఖ స హాయ మంత్రి బండి సంజయ్, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నానని అన్నారు. అలాగే జిల్లాలోని కార్యకర్త. లతో సమన్వయంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**అల్వాల్, సెప్టెంబర్ 17( నినాదం) :** అల్వాల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్వాల్ గోల్నాక కూడలిలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని జండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరూ సంతృప్తికరంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి ,లక్ష్మీకాంతరెడ్డి ,కృష్ణ గౌడ్ ,భాస్కర్, సూర్య కిరణ్ ,ఉదయ్ ,జోసెఫ్ ,నాగేశ్వరరావు, సంతోష్ రెడ్డి, వీనస్ మేరీ ,బబిత ,రమాదేవి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# పీజీ దూరవిద్య అడ్మిషన్ల గడువు పొడగింపు

**సిద్దిపేట నినాదం:** ఉస్మానియా విశ్వవిద్యాలయం దూరవిద్య విభాగం ప్రొఫెసర్ జి. రామిరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా అందించబడుతున్న వివిధ డిగ్రీ, పీజీ, డిప్లమా కోర్సులలో ప్రవేశాల కోసం గడువు అక్టోబర్ 15 వ తేదీ వరకు పొడిగించినట్లు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల( అటానమస్ )PGRRCDE కో-ఆర్డినేటర్ డాక్టర్. టి. శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, పీజీ, డిప్లమా కోర్సుల్లో చేరదలచిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకొని, అప్లికేషన్ పారాన్ని అధ్యయన కేంద్రంలో సమర్పించి, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేసి, ఆన్లైన్లో ఫీజు చెల్లించడం ద్వారా అడ్మిషన్ ప్రక్రియ పూర్తి అవుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని %ూ+==జణజు%, కోఆర్డినేటర్ డాక్టర్. టి. శ్రీనివాస్ (9440884089) ను సంప్రదించాలన్నారు.

